# FORUM FOR GOOD GOVERNANCE

**REGISTRATION NO. 653/2009**


L. No. FGG/CEO/REP/ 86 /2024

Hyderabad
25th June, 2024

To
The Chief Electoral Officer
Telangana State
Hyderabad

Sir,

**Sub :** Elections to the Parliament – Request to audit the election Expenditure by A.G.- Reg.

**Ref :** A.S. to Government, Finance department letter No. 2548847/151/EBSI/2024 dated 22-6-2024

-: $ :-

In the recently held Parliament elections, Election Commission of India has put a limit of Rs. 95 lakhs as permissible expenditure to be incurred by each contesting candidate. The candidate has to conduct rallies, make efforts to visit all villages / localities in the Constituency and request for votes. He has to provide food and transport to all his followers assisting him during the elections. For all these activities the expenditure limit is Rs.95 lakhs only. Further the Candidates expenditure is regularly monitored by election expenditure observers and the details are put in public domain. When it comes to conducting elections by Election Commission of India, with all the existing staff of Government, Government buildings like schools etc. and Government vehicles the Election Commission of India spent Rs. 622 crores for 17 Parliament Constituencies which works out to Rs. 36.58 crores per Constituency. Since election expenditure is not audit by A.G. it appears lot of wasteful expenditure is taking place. Forum for Good Governance requests the Chief Electoral Officer, Telangana to kindly get the expenditure audited by A.G.

During the state Assembly elections held in November, 2023 an amount of Rs. 701 crores were spent. When requested for expenditure details O/o C.E.O. wrote to district Collectors who inturn wrote to R.D.O.s and R.D.O.s to Thasildars. It appears the officers have no details of expenditure incurred or they are avoiding to give details of expenditure.

**Contd……2**

H. No. 6-1-69, Flat No.204, G.K.R. Mansion, Lakdikapool, Saifabad, Hyderabad – 500004, TS, India
Phone: **040-23230334**, E-mail: ffggapindia@gmail.com, Website: **www.fggindia.org**


Forum for Good Governance once again requests the Chief Electoral Officer Telangana to get the expenditure incurred during Assembly and Parliament elections audited by A.G and put it in public domain.

Yours Sincerely

**M. Padmanabha Reddy**
President
Forum for Good Governance

**Encl :** Ref. cited

**Copy to** all district Collectors for n/a



# ఎన్నికల ఖర్చుపై ఆడిట్ నిర్వహించాలి

- ఎఫ్‌జీజీ సెక్రటరీ పద్మనాభ రెడ్డి

**హైదరాబాద్, వెలుగు:** ఎంపీ, అసెంబ్లీ ఎన్నికల ఖర్చును ఎలక్షన్ కమిషన్ ఆడిట్ చేయించి ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ (ఎఫ్‌జీజీ) ప్రెసిడెంట్ పద్మనాభ రెడ్డి డిమాండ్ చేశారు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన ఎంపీ ఎన్నికల్లో పార్టీల నేతలు రూ.622 కోట్లు ఖర్చు చేశారని మీడియాకు ఈసీ తెలిపిందని గుర్తుచేశారు. అయితే, ఎంపీ ఎన్నికల్లో ఒక్కో అభ్యర్థి రూ.95 లక్షల కంటే ఎక్కువ ఖర్చు పెట్టరాదని రూల్స్ ఉన్నాయన్నారు. అయితే, రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎంపీ ఎన్నికల్లో రూ.622 కోట్లు ఖర్చు చేశారని, అంటే ఒక్కో సీటుకు యావరేజ్‌గా రూ.35.58 కోట్లు ఖర్చు పెట్టారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ఖర్చుపై సీఈవోను ఆర్టీఐ ద్వారా వివరాలు అడిగితే 7 నెలలు దాటినా లెక్కలు ఇవ్వలేదన్నారు. ఎన్నికల ఖర్చుపై అడ్వకేట్ జనరల్‌తో ఆడిట్ జరిపించాలని డిమాండ్ చేశారు.

V6 వెలుగు Wed, 26 June 20
https://epaper.





# అసెంబ్లీ, పార్లమెంట్ ఖర్చులను ఈసీ వెబ్‌సైట్‌లో ఉంచాలి

- ఏజీ ద్వారా లెక్కలను ఆడిట్ చేయించాలి
- అధికారుల దగ్గర లెక్కలు లేకపోవడం దుర్మార్గం
- ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి లేఖ

**దిశ, తెలంగాణ బ్యూరో:** అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఖర్చులను ఎలక్షన్ కమిషన్ వెబ్‌సైటులో ఉంచాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి కోరారు. మంగళవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి ఆయన లేఖ రాశారు. తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలు ఉన్నాయని.ఒక్కో అభ్యర్థి రూ.95 లక్షలకు మించరాదని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలున్నాయని, అన్ని ఖర్చులను వీటి నుంచే చేయాలని స్పష్టంచేసిందని గుర్తుచేశారు. కానీ, తాజాగా జరిగిన ఎంపీ ఎన్నికల్లో ఎన్నికల కమిషన్ రూ.622 కోట్లు ఖర్చు చేసిందని, అంటే ప్రతి పార్లమెంట్ స్థానానికి రూ.36.58 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు.ఎన్నికల్లో చేసిన ఖర్చుపై ఎలాంటి ఆడిట్ ఉండదని, దీనిని ఆసరాగా తీసుకొని నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు అనుమానం వ్యక్తం చేశారు.

అలాగే, గతేడాది నవంబర్‌లో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు రూ.701 కోట్లు అయ్యాయని, సీఈఓను వివరాలు అడిగితే జిల్లా కలెక్టర్లు ఖర్చుల వివరాలు పంపాలని సూచించామని.వారు ఆర్డీఓలకు,తహసీల్దార్లకు లేఖలు రాశారని చెప్పినట్లు గుర్తుచేశారు.అసెంబ్లీ ఎన్నికలు జరిగి 7 నెలలు అవుతున్నా నేటికీ ఎవరిదగ్గర సరైన లెక్కలు లేవన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఖర్చైన రూ.701 కోట్లు, ఎంపీ ఎన్నికలకు ఖర్చైన రూ.622 కోట్ల ఖర్చు లెక్కలను ఏజీ ద్వారా ఆడిట్ చేయించి వాటి వివరాలను ఎలక్షన్ కమిషన్ వెబ్‌సైట్లో పొందుపర్చాలని ఎన్నికల ప్రధాన అధికారిని కోరారు.